# పాములగారడి

పాములు పట్టుకొనుట, వాటి కోరలు తీసివేసి వాటిని ఆడించుచూ చిన్న ప్రదర్శనలిచ్చి పారితోషికం తీసుకొనుట వీరి వృత్తి. పాములలో రకాలు (1) నాగుపాము (2) జర్రిగొడ్డు (3) తాడి జర్రి (4) పింజరి (5) కొండ చిలువ (6) కట్లపాము (7) రెండుతలకాయల పాము మొదలయినవి. వీటికి మేత చిన్నకప్పలు, తొండలు, చేపలు, బల్లులు మొదలైనవి. వీరు పాములను నాలుగు రోడ్ల కూడలిలోనూ, సినిమా, టి.వి. షూటింగులలోను ఆడించి సంపాదించుకొంటారు.



ఈ పాములాడించే బృందాలు హైదరాబాదు, ఏలూరు, తాడేపల్లిగూడెం, కామారెడ్డి, నిజామాబాదు, వరంగల్ జిల్లా, కృష్ణాజిల్లాలోని విజయవాడలోనూ ఉన్నవి. వీరు పాముల ఆటప్రదర్శించునప్పుడు ఏవి విషజాతికి చెందినవి ఏవి కావు అని విరంగా చెప్పెదరు. అందువలన ప్రేక్షకులకు పాముల గురించి ఒక అవగాహన యేర్పడి మనసులో ఉన్న అనవసరభయాలు తొలగిపోతాయి.